ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -285 పేజీలు - 08 వెల - 06/- శుక్రవారం 17 జనవరి 2025

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

## 12మంది మావోలు హతమైనట్లు ప్రకటన




రాయపూర్,జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) : ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. నక్సల్స్ ప్రతిచోటా ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లను (ఐఈడీ) అమర్చారని, బీజాపూర్ నక్సల్స్ దాడి పిరికిపంద చర్య అని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ అన్నారు.ఇటీవల చాలా మంది ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు లొంగిపోయారు. అలా లొంగిపోయిన వారికి ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోంది. గతేడాది భారీగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఘటనల్లో అనేక మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఇక కొత్త సంవత్సరంలో ఇది భారీ ఎన్‌కౌంటర్‌గా చెప్పొచ్చు.

# 18న ఎపికి అమిత్ షా రాక

### రెండ్రోజుల పర్యటించనున్నట్లు వెల్లడి



**అమరావతి,జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 18వ తేదీన రాబోతున్నారని గురువారం బిజెపి ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా 18వ తేదీ రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ఆ రోజు రాత్రి ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అవుతారని.. అనంతరం విజయవాడలోని హోటల్లో బస చేయనున్నారు. 19వ తేదీన కృష్ణా జిల్లా, గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాంగణాలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు.




# డాకింగ్ ప్రక్రియ విజయవంతం

- డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా
- 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్
- 2040 నాటికి మనుషులపై పంపాలని యోచన

2లో

# పి-4 భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్

**2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం**
**తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14లక్షలు**



- ఆదాయం పెంచి రాష్ట్ర గతిని మార్చే ప్రయత్నం
- గతంలో ఐటి అంటే ఎగతాళి చేశారు
- గత ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలు పారిపోయేలా చేశారు
- పోలవరం ప్రాజెక్టును గోదాట్లో కలిపేశారు
- మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు

2లో

2047 నాటికి రాష్ట్రాన్ని 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం రూ.2.68లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14లక్షలు అవుతుందని తెలిపారు. గత ఐదేళ్లలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారని చంద్రబాబు విమర్శించారు.

# నేడు కేబినెట్ సమావేశం




- ఉచిత బస్సు, రైతు భరోసాపై చర్చ
- బానకచర్ల ప్రాజెక్ట్ పై కీలక నిర్ణయం
- పెట్టుబడిదారులకు భూ కేటాయింపులపై ఆమోద ముద్ర
- గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10శాతం రిజర్వేషన్
- ఇతర అంశాలపైన కేబినెట్ లో నిర్ణయాలు తీసుకునే అవకాశం

వెలగపూడి జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) : ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నేడు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశం కానుంది.. ఉదయం 11 గంటలకు సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి చర్చించే అవకాశముంది. ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటనపై కూడా ఏపీ కేబినెట్ లో చర్చిస్తారు. మిగతా 2లో...

# విశాఖ స్టీల్ ప్లాంట్‌కు జవసత్వాలు...!!

- ఆర్థిక ప్యాకేజీ ప్రకటించే యోచనలో కేంద్రం
- రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు సమాచారం
- కేంద్రమంత్రి కుమారస్వామి నేడు అధికారికంగా ప్రకటించే యోచన?




2లో




# ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటాం


- కృష్ణా జలాల విషయంలో ట్రైబ్యునల్ కీలక నిర్ణయం
- విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం వాదనలు వింటామన్న బ్రిజేష్ ట్రైబ్యునల్
- 811 టీఎంసీలలో రెండు రాష్ట్రాల వాటాను తేల్చడం ముఖ్యమని వెల్లడి

2లో

# నటుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి...



- సైఫ్ శరీరంపై మొత్తం ఆరు కత్తిపోట్లు
- ప్రకటించిన లీలావతి హాస్పిటల్ వైద్యులు
- మెడ, వెన్నెముకపై లోతైన గాయాలు అయినట్లు వెల్లడి
- సైఫ్ అలీ ఖాన్ ఇంటి సిబ్బందిని ప్రశ్నిస్తున్న పోలీసులు
- సీసీ ఫుటేజీల ఆధారంగా దుండగుడి ముఖం గుర్తింపు!
- లీలావతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నటుడు



2లో

# విశాఖ స్టీల్ ప్లాంట్‌కు జవసత్వాలు

న్యూఢిల్లీ,జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :
ఆర్థికంగా నష్టాల్లో ఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం సిద్ధమైంది. ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థికంగా, నిర్వహణ పరంగా నష్టాలను ఎదుర్కొంటోంది. దీన్ని అధిగమించేం దుకు భారీగా సాయం అందించాలని నిర్ణయించింది. గురువారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో స్టీల్ ఎ÷–లాంట్ అంశంపై చర్చ జరిగింది. ఆర్థిక వ్యవహారాల కేబినెట్ ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్టు సమాచారం. రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ఎ÷–లాంట్‌ను నడిపేందుకు సిద్ధమైనట్టు సమాచారం. దీనికి సంబంధించిన విధివిధానాలను కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి శుక్రవారం వెల్లడించే అవకాశముంది. ఇటీవల సీఎం చంద్రబాబు.. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసినప్పుడు విశాఖ స్టీల్ ఎ÷–లాంట్‌కు ఆర్థిక ప్యాకేజీ అందించాలని కోరిన విషయం తెలిసిందే. స్టీల్ ఎ÷–లాంట్ ప్రైవేటు పరం కాదని గతంలోనే కేంద్ర మంత్రి కుమారస్వామి వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ మార్గాలపై పలుమార్లు మంత్రిత్వశాఖ చర్చలు జరిపింది. నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలని కేంద్రం గతంలో నిర్ణయం తీసుకుంది. కనీస సామర్థ్యంతో పనిచేస్తుండడమే నష్టాలు పెరిగిపోవడానికి కారణమని కేంద్రం అంచనాకు వచ్చింది. దీంతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ఇతర ఉక్కు పరిశ్రమల మాదిరిగా సొంతంగా గనులు లేకపోవడమే విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాలకు కారణమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. సెయిల్‌లో విలీనం చేయాలన్న డిమాండ్‌ను కూడా కార్మిక సంఘాలు చేస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో కార్మికుల ఆశలు చిగురించాయి. విశాఖ ఉక్కు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం సిద్ధం కావడంతో.. ప్రత్యేక ప్యాకేజీ విధివిధానాలు ఎలా ఉంటాయన్న అంశంపై కార్మిక వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఇక ఆర్థిక ప్యాకేజీపై కేంద్రం అధికారిక ప్రకటన వెలువడితే సంస్థతో పాటు ఉద్యోగుల ఆర్థిక కష్టాలు తొలగినట్టే. నాలుగు నెలలుగా జీతాలు లేవంటూ విశాఖ ప్లాంట్ అధికారుల సంఘం ప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను కలిశారు. వితంతువులకు పెన్షన్లు కూడా అందడం లేదని సీఎస్‌కు వినతి పత్రం అందజేశారు. విశాఖ ఉక్కు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, ప్రభుత్వం తక్షణమే చేయవలసిన సాయం గురించి సీఎస్‌ను కోరారు. పెద్ద ఎత్తున చేపట్టిన అమరావతి నిర్మాణానికి, పేదల ఇళ్లకు నాణ్యమైన విశాఖ ఉక్కును వినియోగించేలా చూడాలని కోరారు. సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నెలకు రూ.500 కోట్లు చొప్పున నాలుగు నెలలు అడ్వాన్సుగా ఇచ్చేట్లు ఒప్పించాలని అభ్యర్థించారు.
ఇక విశాఖ ఉక్కును కష్టాల నుంచి గట్టెక్కించేందుకు కేంద్రం మంచి ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని యోచిస్తోందని ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఇటీవలే పేర్కొన్నారు. 7.5 మిలియన్ టన్నుల సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ఎ÷–లాంట్.. ఇటీవల కాలంలో ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. పేరుకుపోతున్న అప్పులు, కార్యకలాపాల నిర్వహణకు అడ్డంకులు, అంతర్జాతీయ మార్కెట్లో ఎదురుగాలుల కారణంగా సంస్థ ఇక్కట్ల పాలైంది. అయితే, సంస్థను ఆదుకునేందుకు ఉన్నత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని స్టీల్ సెక్రెటరీ సందీప్ పౌంఢ్రిక్ ఇటీవల జాతీయ మీడియాకు తెలిపారు.

# నేడు కేబినెట్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)
తెలంగాణ ప్రభుత్వం బానకచర్ల ప్రాజెక్ట్ పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయం విదితమే. కాగా.. ఎజెండా తర్వాత ఈ అంశంపై కూడా కేబినెట్ లో చర్చ జరిగే అవకాశం ఉందంటున్నారు. రైతు భరోసా హామీల అమలుపై చర్చించే అవకాశముంది. ఇక, పలు కంపెనీలకు భూములు కేటాయింపులకు ఆమోద ముద్ర వేసే ఛాన్స్ ఉంది.. మద్యం దుకాణాల్లో గీత కార్మికులకు 10శాతం కేటాయింపు అంశంపై చర్చించి ఓ నిర్ణయానికి రాబోతున్నారు.. గీత కార్మికులకు ఇచ్చే షాపులకు సంబంధించి కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశముంది. మరోవైపు కేబినెట్ భేటీ అనంతరం.. మంత్రులతో తాజా రాజకీయ పరిణామాలు, ఇతర అంశాలపై కూడా ముఖ్యమంత్రి చర్చించే అవకాశం ఉంది.

## విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం వాదనలు వింటాం

హైదరాబాద్,జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :
ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం సమర్పించిన అదనపు టర్మ్ ఆఫ్ రెఫరెన్స్‌పై మొదట విచారణ చేపట్టాలని ట్రైబ్యునల్ నిర్ణయించింది. ఏపీ పునర్విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాల పంపిణీ అంశంపై తొలుత వాదనలు వింటామని తెలిపింది. 811 టీఎంసీలలో రెండు రాష్ట్రాల వాటాను తేల్చడం ముఖ్యమని ట్రైబ్యునల్ పేర్కొంది. మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాలకు కేటాయింపులపై ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటామని తెలిపింది. ఆ తర్వాత 89వ సెక్షన్ ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.

# డాకింగ్ ప్రక్రియ విజయవంతం

హైదరాబాద్,జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :
ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

# నటుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి..



ముంబై,జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :
ముంబైలోని తన ఇంట్లో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేశాడు ఓ దుండగడు. గురువారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో అతనిపై అటాక్ జరిగింది. దొంగతనం కోసం వచ్చిన వ్యక్తి.. హీరో సైఫ్ అలీఖాన్‌పై వాగ్వాదానికి దిగాడని, ఆ తర్వాత కత్తితో అటాక్ చేసినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నట్లు వెల్లడించారు. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. వారం క్రితం అతను స్విట్జర్లాండ్ నుంచి తిరిగి వచ్చాడు. భార్య కరీనా కపూర్, ఇద్దరు పిల్లలతో కలిసి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకునేందుకు యూరోప్ వెళ్లాడు. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు డాక్టర్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు డాక్టర్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు డాక్టర్లు వెల్లడించారు. న్యూరోసర్జన్ నితిన్ దంగే, కాస్మిటిక్ సర్జన్ లీనా జైయిన్, అనస్థటిస్ట్ నిషా గాంధీ.. ప్రస్తుతం సైఫ్‌కు చికిత్స అందించినట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్ నీరజ్ ఉత్తమని తెలిపారు. సైఫ్ ఇంట్లో పనిచేసే పనిమనిషి చేయికి కూడా కత్తి గాయాలు అయ్యాయి. పోలీసులు ఆమె స్టేట్మెంట్‌ను రికార్డు చేశారు. రెండున్నర గంటల పాటు సైఫ్‌కు సర్జరీ చేశారు. ప్రస్తుతం అతను ఆపరేషన్ థియేటర్ రూంలోని రికవరీ రూమ్‌లో ఉన్నాడు.

# పి–4 భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్

అమరావతి జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :
2047 నాటికి రాష్ట్రాన్ని 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్య
వస్థగా మార్చడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం రూ.2.68లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14లక్షలు అవుతుందని తెలిపారు. గత ఐదేళ్లలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారని చంద్రబాబు విమర్శించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వృద్ధిరేటుపై ప్రజెంటేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతిని భ్రష్టుపట్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పీ4 భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్ అవుతుందని.. గతంలో పీ 3 సంపద సృష్టించిందన్నారు. ఇండియా 1 నుంచి 2 శాతం గ్రోత్ చేయడం వల్ల దాన్ని హిందూ గ్రోత్ రేట్ అని ఎగతాళి చేశారన్నారు. ప్రజల్ని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏడు నెలలు ఏం చేశామో దక్షిణాది రాష్ట్రలతో కంపేర్ చేసి చెపుతామన్నారు. 'టీడీపీ పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్‌ఆర్‌బీఎం కూడా ఇలా వెళితే భారిగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పడు డెట్ ట్రాప్‌లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019–24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి వ్యవసాయం రైతుకు అండగా ఉన్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం జీవనాడి. గత ప్రభుత్వ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపారు.సంపద సృష్టిస్తాం.. ప్రజల ఆదాయం పెంచుతాం. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. మౌలిక సౌకర్యాల కల్పనలో సంస్కరణలు తీసుకువచ్చా. పవర్ సెక్టార్‌లో సంస్కరణల ద్వారా రాష్ట్రానికి వెలుగులు తెచ్చాం ఓపెన్ స్కై పాలసీ ద్వారా దుబాయ్–హైదరాబాద్ విమాన సర్వీసు ప్రవేశపెట్టాం. హైదరాబాద్‌లో తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టాం. 163 కి.మీ మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాం. అందుకే తెలంగాణకు హైదరాబాద్ నుంచే ఎక్కువ ఆదాయం వస్తోంది. స్వర్ణాంధ్రప్రదేశ్, విజన్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇంటిని జియో ట్యాగ్ చేసి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తున్నాం. నేషనల్ పేమెంట్ గేట్‌వే ద్వారా ఎన్‌పీ ఖాతాలు తీసుకుంటున్నాం. విపత్తు సమయాల్లో పరిహారం అందించేందుకు బాధితుల ఇళ్లు, బ్యాంకు ఖాతాల విషయంలో ఇబ్బందులు తలెత్తాయి. ఇంటికి జియో ట్యాగ్, ఎన్‌పీ ఖాతాతో ఇబ్బందులు అధిగమించవచ్చన్నారు. హెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం అని అన్నారు. 'ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం ఆనందంగా ఉండాలి. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో
ముందుకెళ్తున్నాం. గతంలో నేను చెప్పింది.. ఇప్పుడు జరిగేది ప్రజలకు వివరించాం. ప్రజలను భాగస్వాములను చేసుకుని ముందుకెళ్తున్నాం. విజన్ డాక్యుమెంట్‌కు దేశంలో తొలిసారి 16లక్షల వ్యూస్ ఇచ్చారు. వికసిత్ భారత్‌కు కూడా ఈ స్థాయిలో స్పందన రాలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాం. పది సూత్రాలతో మళ్లీ విజన్ రూపొందించాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం లక్ష్యం. 2047 నాటికి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యం. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి నిరంతరం శ్రమించాలి. పేదలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి కార్యక్రమం చేపట్టాలి. ధనికులు తమ శక్తి సామర్థ్యాల మేరకు కార్యక్రమాలు చేపట్టాలి. ఇప్పటికే సంపద సృష్టిలో పీ–3(పబ్లిక్–ప్రైవేట్– పార్టనర్‌షిప్) గేమ్‌ఛేంజర్‌గా నిలిచింది. అందుకే పీ–4 విధానం తీసుకొచ్చాం. ప్రజలను ఆర్థికంగా పైకి తేవడానికి పీ–4 విధానం (పబ్లిక్–ప్రైవేట్– పీపుల్– పార్టనర్‌షిప్) గేమ్ ఛేంజర్ కానుందని వివరించారు 'గతేడాదితో పోలిస్తే ఈసారి 4.03 శాతం వృద్ధి సాధించాం. ఈసారి వృద్ధిరేటు 12.94శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నాం. రాష్ట్ర వనరులు, ఎఫ్‌ఆర్‌బీఎం ద్వారా రూ.3.23లక్షల కోట్లు ఖర్చు పెట్టొచ్చు. 15శాతం వృద్ధితో వచ్చే ఏడాదికి జీఎస్‌డీపీ 18.47లక్షల కోట్లుగా ఉంటుంది. రూ.64,600 కోట్ల ఎఫ్‌ఆర్‌బీఎంకు అవకాశం వస్తుంది. దీని వల్ల రాష్ట్రానికి రూ.1,20,056 కోట్ల ఆదాయం వస్తుంది. ఇదే విధంగా వృద్ధి సాధిస్తే ఏడాదికి అదనంగా రూ.20,645 కోట్లు వస్తుందని సీఎం వివరించారు. పండుగల సంస్కృతిని కాపాడటమే అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ జీఎస్డీపీ ఫస్ట్ అడ్వాన్స్ ఎస్టిమెట్ 2024–25పై సీఎం మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు సరిహద్దుల్లో ఉండటంతో రాయలసీమలో జల్లికట్టు ఉండేదని.. గ్రామాలకు ఈ సారి 10 లక్షల మంది వచ్చారని తెలిపారు. తమ మూలాలను గుర్తు పెట్టుకోవడం మంచి అలవాటన్నారు. తెలుగువారు గ్లోబల్‌గా ఎదుగుతున్నారన్నారు. గతంలో సంక్రాంతికి ఇప్పటి సంక్రాంతికి రాష్ట్రంలో రోడ్లలో తేడా స్పష్టంగా కనిపించిందన్నారు. అందరినీ ఫ్రీ వదిలివేశాం... వాళ్ళు కూడా ఆనందంగా ఉన్నారని సీఎం అన్నారు. ఏపీకి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచుతామని.. ఆదాయం పెరిగితే పేదవాళ్ళకు సంక్షేమ పథకాలను అమలు చేసి పెద్దవాళ్ళను పైకి తీసుకురావచ్చని చెప్పుకొచ్చారు. అప్పట్లో ఆర్థిక సంస్కరణలు ఫలితాలను ఇచ్చాయన్నారు. తాను వాటిని మనసా వాచా నమ్మానన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వెలుగులు పెంచానని.. కానీ తాను అధికారాన్ని కోల్పోయానని తెలిపారు. ఐటీని తీసుకువచ్చానని... ఈరోజు ఐటీ అనేక కుటుంబాల్లో జీవనోపాధి కలిపించిందన్నారు. హైదరాబాద్.. ఇండియాలో నెంబర్ 1 అయ్యి తెలంగాణకు బ్యాక్ బోన్‌గా మారిందని.. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తుందన్నారు. ఐటీ తిండి పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఐటీ ఇప్పుడు ఎక్కడికో తీసుకెళ్తోందన్నారు. సంపద పెంచితే ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలుకు అవాకాశం ఉంటుందని.. ఇదే తాను నమ్మిన సిద్దాంతమన్నారు. ఆర్థిక సంస్కరణలు అప్పట్లో వేరే మార్గం లేకుండా చేశారని.. అయితే రెండో తరం సంస్కరణలను తాను మొదలుపెట్టినట్లు తెలిపారు. పవర్ సెక్టార్ రిఫార్మ్స్, విమానాశ్రయాలకు ఓపెన్ ÷÷–ల పాలసీ, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు నుంచి చెన్నైకి తరువాత గో÷–డలెన్ క్వార్డలైటర్‌లు వచ్చాయని... సంపద వచ్చింది ఆదాయం పెరిగిందని తెలిపారు. 'నేను పెన్షన్ పెంచాను.. దీని వలన వారిని చూసేందుకు పిల్లలు ముందుకు వస్తున్నారు. మనుషులను మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులను అందరినీ కనెక్ట్ చేస్తున్నాను. ఇల్లు అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసమే. పీ – 4 అనేది ఒక గేమ్ చేంజర్‌గా మారుతుంది. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు అట్టడుగు స్థాయి ఉన్నవారిని పైకి తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం జీఎస్‌డీపీ ముఖ్యం. నేను అనుకున్న లక్ష్యానికి భవిష్యత్తులో రీచ్ అవుతాము. మేము తయారు చేసిన విజన్ డాక్యుమెంట్‌పై 16 లక్షల మంది తమ అభిప్రాయాలను ఇచ్చారు. చివరకు కేంద్రం వికసిత భారత్‌కు కూడా అన్ని అభిప్రాయాలు రాలేదు' అని ముఖ్యమంత్రి అన్నారు. ప్యామిలీ మెంబర్స్ అందరికి కనెక్ట్ చేసి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. విపత్తు వస్తే ప్రతి ఇంటికి సాయం అందించగలుగుతామన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ప్యామిలీ సాధనే లక్ష్యమన్నారు.




## లింగాల గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం




పాములపాడు జనవరి-15 (రిపబ్లిక్ న్యూస్):-
పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 22 మంది పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా జె.గౌతమి, రెండవ బహుమతిగా జయ రాణి, కామ్రేడ్ టి.రామకృష్ణ కుమారుడు కోడలు టి.కిషోర్, టి. అశ్విని, మూడో బహుమతి సర్పంచ్ పి.మల్లేశ్వర్ రెడ్డి, నాలుగో బహుమతి ఎస్సార్.శ్యామల లలు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకులు బి.రమణమ్మ, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.స్వామన్న, లింగాల సిపిఎం పార్టీ శాఖ సహాయ కార్యదర్శి ఈ. ఆనంద్ గౌడ్, బి.రామకృష్ణమ్మ, పి. అనసూయమ్మ, ఎం.లక్ష్మీదేవి, పిక్కిలి సోమేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.


## జాతీయస్థాయి చదరంగం పోటీలకు రిడ్జ్ పాఠశాల విద్యార్థులు



**కర్నూలు ప్రతినిధి జనవరి 16(రిపబ్లిక్ న్యూస్):**
ఈనెల 17 నుంచి 21 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ జిల్లాలో జరగబోయే 13వ జాతీయస్థాయి స్కూల్స్ కాంపిటీషన్ పోటీలకు రిడ్జి పాఠశాలలకు చెందిన విద్యార్థులు రిశ్విత, మన్విత్, శ్రీశాంత్, జుణీత్, దర్శిల్ లు ఎంపికైనట్టు పాఠశాల సీఈవో గోపీనాథ్, ఖో - సీఈవో సౌమ్య గోపీనాథ్ లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు పాఠశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పాఠశాల డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపాల్ రాజకమల్ లు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో సమానంగా అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామన్నారు. కోచ్ ఇమామ్ హుస్సేన్ తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, నాగేంద్ర లను ప్రత్యేకంగా అభినందించారు.ది

## పారిశుద్ధ్య కార్మికులు స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలి

**- నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**



**కర్నూలు ప్రతినిధి జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్):**
నగరంలో తెల్లవారుజామున నుంచే విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులు, తగు స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. గురువారం ధర్మపేట, గాంధీనగర్, ఛత్రీబాగ్, బొంగుల బజార్, తదితర ప్రాంతాల్లో కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగాల బారిన పడకుండా కార్మికులు రక్షణ దుస్తులు, చేతులకు గ్లౌస్‌లు, కాళ్ళకు బూట్లు వంటివి ధరించాలని సూచించారు. ప్రజారోగ్యంతో పాటు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. తమకు కేటాయించిన కాలనీల్లో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలని, ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చేంత వరకు ఉండొద్దని ఆదేశించారు.

## పౌర గుర్తింపు సర్వే వేగవంతం చేయాలి

**- నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**

**కర్నూలు ప్రతినిధి జనవరి16 రిపబ్లిక్ న్యూస్:**



నగర వ్యాప్తంగా పౌర గుర్తింపు సర్వే వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సచివాలయ కార్యదర్శులతో సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికి 80,553 మంది పౌరులు ప్రభుత్వ రికార్డుల్లో లేరని, వారిని వెంటనే గుర్తించి ఆయా సచివాలయ పరిధిలో ఉన్నట్లు నిర్ధారించాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలని, జాప్యం చేయకుండా సిబ్బంది పకడ్బందీగా సర్వే నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ, అధికారులు సాదిక్, ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### జగన్ అధికారంలో ఉండగా మదంతో కక్షసాధింపులకు పోయాడు,

# కోర్టులలో శృంగభంగం పాలయ్యాడు

**: జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడి.**



**కర్నూలు ప్రతినిధి జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్):**
చంద్రబాబునాయుడు మంజూరైన బెయిల్ను రద్దు చేయాలనీ గత జగన్ ప్రభుత్వం వేసిన పిటీషన్ ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడంతో శృంగభంగం పాలయ్యాడనీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడించారు. ఈ విషయమై వారు పత్రికల మాట్లాడుతూ, జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు అధికారమదంతో అప్పటి ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు కక్షసాధింపులకు పూనుకొని అర్ధం పర్ధం లేని కేసులలో ఇరికించేందుకు సర్వప్రయత్నాలు చేసి చివరికి 2023 సెప్టెంబర్ 9న స్కిలెవలప్మెంట్ లో 240 కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారన్న నెపంతో సి.ఐ.డి ని అడ్డంపెట్టుకొని చంద్రబాబునాయుడు అక్రమంగా అర్ధరాత్రి సి.ఐ.డి. పోలీసుల చేత అరెస్టు చేయించి వారిని 52 రోజులపాటు జైలులో ఉంచి శునకానందంపొందారు. జగన్ ప్రభుత్వం మోపినటువంటి ఆరోపణలో కనీసం చంద్రబాబు ఒక్క రూపాయి కూడా అవినీతికి పాల్పడినట్లు రుజువు చేయలేకపోయిందనీ, చివరికి చంద్రబాబు హైకోర్టు బెయిల్ మంజూరు చేసిందనీ గుర్తుచేశారు. అక్టోబర్ 31న చంద్రబాబు విడుదలై బయటకు వచ్చిన తర్వాత కోర్టు ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటించారనీ అన్నారు. అయితే సాక్షులను ప్రభావతిం చేస్తారంటూ వై.యస్. జగన్మోహన్రెడ్డి చంద్రబాబు హైకోర్టు మంజూరు చేసిన బెయిల్ను రద్దు చేయాలంటూ కోట్లాది రూపాయాల ప్రజాధనాన్ని పొన్నవోలు సుధాకరరెడ్డి, మరియు సుప్రీంకోర్టు న్యాయవాదులకు వెచ్చించీ సుప్రీంకోర్టులో పిటీషన్ వేయించారనీ, అక్కడ సుప్రీంకోర్టు ధర్మాసనం ఆపిటీషన్ ను డిస్మిస్ చేసిందనీ. అంతేగాక జగన్ మరొక పత్రికా విలేకరి బాలగంగాధరతిలక్ అనునతనితో కూడా బెయిల్ద కోరుతూ పిటీషన్ వేయించగా దానిని కొట్టివేస్తు అతనిపై తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది సుప్రీంకోర్టు ధర్మాసనం.
గతంలో జగన్ తండ్రి వై.యస్. రాజశేఖరరెడ్డి శ్రీ చంద్రబాబునాయుడు 29 ఆరోపణలు చేస్తూ సాక్షాత్తు రాష్ట్ర శాసనసభలో నిజనిర్ధారణ కమిటీని వేయగా అకమిటీ సుదీర్ఘకాలంపాటు అధ్యనం చేసి ఆరోపణలలో ఏలాంటి నిజాలు బయట పెట్టలేకపోతే ఆయన వేసిన కమిటీని ఉపసంహరించుకోవడం జరిగిన విషయము, అలాగే జగన్ తల్లి విజయమ్మ చంద్రబాబునాయుడు అవినీతి ఆరోపణలంటూ సుప్రీంకోర్టుకు వెళ్లగా అందులో ఎలాంటి నిజాలు లేవనీ, ఇది కేవలం డస్టుబిన్ కేసుగా పరిగణించాల్సిఉంటుందనీ హెచ్చరించారు. ప్రస్తుతం స్కిల్ కేసులో కూడా న్యాయస్థానంలో అదే జరిగిందనీ గుర్తుచేస్తున్నా. చట్టం, న్యాయం, ధర్మం, అనే వాటిని చంద్రబాబునాయుడు గారు నమ్మి పనిచేస్తున్న పాలనాధక్షత కలిగి వారనీ అలాంటి ఆరోపణలు చేసినటువంటి జగన్కు దొరికేది కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు ఉంటుంది తప్ప ఎలాంటి అవినీతి ఆనవాలు దొరకవనీ తెలియజేస్తున్నా.
మే13 2024లో ప్రజాక్షేత్రంలో జగన్కు పరాభవం జరిగితే నిన్న సుప్రీంకోర్టులో అదే జరిగిందనీ, ఇకనైనా జగన్ ఇలాంటి చీప్ పాలిటిక్స్ మానుకోవాలనీ హితవు కోరుతున్నాను. ఎప్పటికైనా చంద్రబాబు గారు కడిగిన ముత్యం అవుతారు తప్ప ఏ మరకా వారికి అంటదనీ, 22 ఈ.డి. కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్ బెయిల్ పై బయట తిరుగుతున్నానన్న సంగతి మరువవద్దనీ గుర్తుచేస్తున్నా. ఏ క్షణమైనా నీకు జైలు తప్పదు. ఈ విషయం గుర్తుంచుకో జగన్,

# పాలస్తీనా ప్రజలకు అండగా ఉందాం

**: వక్తల పిలుపు**



**కర్నూలు ప్రతినిధి జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్):**
పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధాన్ని రెండు దేశాల మధ్య యుద్ధంగా చూడకూడదని ప్రపంచంలో జరుగుతున్న సామ్రాజ్యవాదానికి ప్రతిబింబంగా చూడాలని, ఈ నేపథ్యంలో పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న దారుణ మారణకాండ కు వ్యతిరేకంగా మేధావులు కవులు కళాకారులు గళం విప్పాలని పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడాలని వక్తలు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం నగరంలోని బావర్చి ఫంక్షన్ హాల్ లో కవి చౌసా రచించిన 'బిసాన్ ఓవ్ డా ' పుస్తకాన్ని ప్రముఖ ఆర్థిక నిపుణులు డాక్టర్ మన్సూర్ రెహమాన్ ఆవిష్కరించారు. నంది అవార్డు గ్రహీత మహమ్మద్ మియా సభ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పుస్తకాన్ని కథా రచయిత ఇనాయతుల్లా సమీక్షించారు. సభలో సమీక్షకులు మాట్లాడుతూ ఒక చిన్న దేశంపై సామ్రాజ్యవాద దేశాలన్నీ కలసి యుద్ధం చేస్తూ పసి పిల్లల్ని మహిళల్ని చంపుతూ ఆ దేశాన్ని నెత్తుటి మయం చేశాయని దీన్ని చౌశా గొప్ప కవిత్వంగా రాశాడని అన్నారు. బిసాన్ ఓవ్ డా పాలస్తీనాలో జర్నలిస్ట్ గా పని చేస్తూ యుద్ధాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా అందిస్తుందని, ఆమె అందించడం మూలంగా ఆ దేశంలో జరుగుతున్న స్థితిగతులన్నీ మనకు తెలుస్తున్నాయని అన్నారు. ఆ నేలను నెత్తుటితో తడుపుతున్నారనే విషయాలన్నీ ఈ పుస్తకంలో ఉన్నాయన్నారు. ఆవిష్కర్త మాట్లాడుతూ ఈ ప్రపంచాన్ని గుప్పెట్లో పెట్టుకోవాలన్న సామ్రాజ్యవాద కాంక్ష చాలా ప్రమాదమని అన్నారు. దీనికి వ్యతిరేకంగా సామ్యవాదాన్ని కోరుకుంటూ కవి చౌశా రచనలు సాగిస్తున్నారని అన్నారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి మనదేశంలో కూడా మతోన్మాదులు పెట్రేగిపోతున్నారని పాలస్తీనాన్ని ధ్వంసం చేసినట్లే మన దేశాన్ని ధ్వంసం చేసే కుట్రలు పన్నుతున్నారని మతోన్మాదం బలమైన ఆయుధంగా పాలిస్తున్నారని లౌకిక సమాజాన్ని అందరం కలిసి నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. మాట్లాడుతూ ప్రముఖ కవి వెంకటకృష్ణ మాట్లాడుతూ కవి చౌశా ఇప్పటివరకు తన రాసిన రచనలన్నీ వర్తమాన ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలే వస్తువులుగా రాశాడని అన్నారు. ఆవాజ్ నాయకులు ఇక్బాల్ మాట్లాడుతూ ఈ దేశాన్ని అందరం కలిసి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మతోన్మాద శక్తుల ఆటలు సాగమని, అలాగే పాలస్తీనా ప్రజలకు అందరం అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. మహాప్రస్థానం మరో ప్రస్థానం సమూహం నిర్వహణలో కొనసాగించారు. సభను కవి కెంగార మోహన్ ప్రారంభించగా సభలో ప్రతులను ఇవ్వాల్సిన కోడుమూరు ఆవాజ్ నాయకులు ముస్తఫా, యూసుఫ్ లు అందుకున్నారు. సభలో కవులు కళ్యాణదుర్గం స్వర్ణలత, సయ్యద్ జహీర్ అహ్మద్, రామాంజనేయులు, విజయులు తనగల, రెడ్డి హరిచంద్ర రెడ్డి, ఆద్య మెడికల్స్ అధినేత ఏవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు (వినికిడి పరీక్ష యంత్రం) ఇంపేడెన్స్ ఆడియోమెట్రీ మిషన్ విరాళం



**కర్నూలు ప్రతినిధి జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్):**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు అమీలియో హాస్పిటల్ కర్నూలు, డా.లక్ష్మీ ప్రసాద్, మూడు లక్షల 85 వేల రూపాయల విలువ గల వినికిడి పరీక్ష యంత్ర%శీ%) ఇంపీడెన్స్ ఆడియోమెట్రీ మిషన్ ఆసుపత్రికి విరాళంగా అందజేసినట్లు తెలిపారు.
ఇంపీడెన్స్ ఆడియోమెట్రీ యంత్రం అనేది నొప్పిలేని, నాన్‌వాసివ్ వినికిడి పరీక్ష చేసే యంత్రం ఇది వివిధ శబ్దాలులను వినగల వ్యక్తి సామర్థ్యాన్ని కొలుస్తుంది అని అన్నారు.
రోగులకు వినికిడి లోపం సంభవించిందో లేదో తెలుసుకోవడానికి శస్త్రచికిత్సకు ముందు మరియు తర్వాత వారి వినికిడిని పర్యవేక్షించడానికి ఆడియోమెట్రీ పరీక్ష చేస్తారని అన్నారు. ఆసుపత్రికి వచ్చే సదరం పేషంట్స్ వారికి కూడా ఉపయోగిస్తామని అన్నారు.
ఆడియోమెట్రీ పరీక్ష మిషన్ ఇవ్వడానికి ముందు కొచ్చిన డా. లక్ష్మీ ప్రసాద్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఆసుపత్రిలో ఇఎన్టి విభాగాలకు వీటిని అందించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.సీతారామయ్య, సీఎస్ఆర్ఎంఓ, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్,పి.సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, ఇఎన్టి హెచ్ ఓ డి, డా.వీరకుమార్, అసోసియేట్ ప్రొఫెసర్, డా.హరికిరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.శ్రీదేవి, డా.మమత, మరియు అమీలియో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డా.లక్ష్మీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

## డ్రంకన్ డ్రైవ్ లో తొమ్మిది వాహనాలు స్వాధీనం

**వాహనదారులను కోర్టుకు తరలింపు**



**కర్నూలు ప్రతినిధి జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్):**
కర్నూలు జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు బుధవారం కర్నూలు ఎ ట్రాఫిక్ సీఐ ఎస్ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో మద్యం మత్తులో వాహనములు నడిపి ఎలాంటి యాక్సిడెంట్స్ జరగకుండా ఉండటానికై ముందు జాగ్రత్త చర్యగా " సి. క్యాంపు " నందు ఎస్.ఐ లు ఏ వెంకటేశ్వర్లు, యూ . ఎర్రన్న తో పాటుగా ట్రాఫిక్ సిబ్బంది, డ్రంకన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఏడు ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు మొత్తం తొమ్మిది వాహనాలను స్వాధీనంలోకి తీసుకొని డ్రంకన్ డ్రైవ్ చేసిన వాహనదారులందరికీ కోర్టులో హాజరు పరుస్తామని కర్నూలు ట్రాఫిక్ సీఐఎస్ మన్సూరుద్దీన్ మీడియాకు తెలియజేశారు.



# కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు

**ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం**

**సుమారు 3985 కోట్ల ఖర్చుతో నిర్మాణం**

**కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త**

**8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినేట్ నిర్ణయం**

**వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్**



న్యూఢిల్లీ,జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) : పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌళిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# ముగిసిన కెటిఆర్ ఇడి విచారణ

**7గంటలపాటు విచారించిన అధికారులు**

**నిధుల మళ్లింపుపైనే అధికారుల దృష్టి**



హైదరాబాద్,జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) : ఫార్ములా-ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణ ముగిసింది. దాదాపు 7 గంటల పాటు అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీసినట్టు సమాచారం. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై ప్రధానంగా ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారించారు. ఫార్ములా-ఈరేస్‌లో నిబంధనల ఉల్లంఘనపై ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి పెద్దసంఖ్యలో భారాస కార్యకర్తలు చేరుకున్నారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. సుమారు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. బాష్పవాయువు, వాటర్‌కెనాన్ల వాహనాలను పోలీసులు తెప్పించారు. ఉదయం 10.40 గంటల నుంచి ఈడీ అధికారులు కేటీఆర్‌ను విచారించారు. ఈ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో పలువురు భారాస నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈడీ ఆఫీసు వైపు వచ్చే వాహనాలను పోలీసులు దారి మళ్లించారు. కార్యాలయం నుంచి వెళ్లిపోవాలని భారాస కార్యకర్తలకు సూచించారు.

# నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం

## ఒకే రోజు.. ఒకే షిఫ్టులో పరీక్షల నిర్వహణ

**పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటన**




న్యూఢిల్లీ,జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) : దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ పరీక్షలు నిర్వహణపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దేశమంతా ఒకే రోజు.. ఒకే షిఫ్టులో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. కేంద్ర విద్య, ఆరోగ్యశాఖల మధ్య సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం చివరకు ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపింది. 'నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయం ప్రకారం.. నీట్ యూజీ పరీక్ష పెన్, పేపర్ పద్ధతిలో నిర్వహిస్తాం. ఒకేరోజు, ఒకే షిఫ్టులో ఈ పరీక్ష ఉంటుంది' అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారి వెల్లడించారు. దేశంలో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే పరీక్షగా నీట్ యూజీ నిలుస్తోంది. 2024లో 24లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. జేఈఈ మెయిన్ తరహాలోనే ఈసారి (2025) కూడా నీట్ యూజీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఎన్టీఏ భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ ఛైర్మన్‌గా నియమించిన నిపుణుల కమిటీ సైతం ఆన్‌లైన్ విధానం (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ - అఃఌ)లో నీట్ నిర్వహించాలని సిఫారసు చేసింది. అయితే, తాజాగా కేంద్ర విద్య, ఆరోగ్యశాఖలు జరిపిన విస్తృత చర్చల్లో ఓఎంఆర్ పద్ధతికే మొగ్గుచూపుతూ నిర్ణయం తీసుకున్నారు.

# 7 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు.

**కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 229 మంది అభ్యర్థులు ఎంపిక.**







కర్నూలు ప్రతినిధి జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ూూూూ% రెండవ బెటాలియన్ లో 7 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.ఈ దేహదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 600 మంది అభ్యర్థులను పిలిచారు. 320 మంది అభ్యర్థులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 251 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.100 మీటర్ల పరుగు పరీక్షలో 154 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.లాంగ్ జంప్ లో 225 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 7 వ రోజు 229 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

ఏదైనా సమస్యల పై , ఇతర కారణాలతో అప్పీలు చేసుకున్న అభ్యర్థులు జనవరి 28 వ తేదీన హాజరు కాగలరని జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డీస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూల్ విమానాశ్రయంకు "ఉయ్యాలవాడ నరసింహారెడ్డి" పేరు పెడతామని గత పాలకులు అధికారికంగా ప్రకటించి పేరు పెట్టకుండా అవమానించారు

**ఓర్వకల్లు ,కర్నూలు ప్రతినిధి జనవరి 16 రిపబ్లిక్ న్యూస్:**



కర్నూలు విమానాశ్రయంకు "ఉయ్యాలవాడ నరసింహారెడ్డి" పేరు పెడతామని గత పాలకులు అధికారికంగా ప్రకటించి పేరు పెట్టకుండా అవమానించారని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈరోజు నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసి వినతి పత్రం సమర్పించామని,ఓర్వకల్లు దగ్గర గల కర్నూల్ విమానాశ్రయంకు ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టించేలా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్ రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ 2019 లో ముఖ్యమంత్రి హెూదాలో కర్నూలు లో విమానాశ్రయం ప్రారంభోత్సవ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు కి ఓర్వకల్లులో ప్రారంభమవుతున్న విమానాశ్రయముకు బ్రిటిష్ వారిని ఎదిరించిన పాలేగాడు, ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం తరఫున కోరడమైనది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కర్నూల్ విమానాశ్రయ పునః ప్రారంభోత్సవంలో ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి పేరు పెడుతున్నామని స్వయంగా ప్రకటించిన సందర్భంలో రాష్ట్ర ప్రజలు, దేశభక్తులు, రాయలసీమ ప్రాంత వాసులందరూ హర్షం వ్యక్తం చేసి సంబరాలు చేసుకోవడం జరిగిందని, అయితే ప్రకటించి 3 సంవత్సరాలు కావస్తున్నా కర్నూల్ విమానాశ్రయంకు శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును పెట్టకపోవడాన్ని అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తుందని తెలిపారు. నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధి బృందంతో మాట్లాడుతూ తప్పకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి, సంబంధిత కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లి కర్నూలు విమానాశ్రయంకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వినతి పత్రం సమర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి టి.ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బి.వి.సుబ్బా రెడ్డి, జిల్లా నాయకులు రాజారెడ్డి, రంగారెడ్డి, మీనాక్షి రెడ్డి, జ్యోతి రెడ్డి, కోట్ల తిమ్మారెడ్డి, సంపతి తారకేశ్వర్ రెడ్డి,వెంకట తిమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, , బైరెడ్డి నవీన్ రెడ్డి, కత్తి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి దినేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి అభయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు, నంద్యాల జిల్లాలలో మొబైల్ టవర్ల అభివృద్ధికి కృషి చేస్తాం

**బిఎస్ఎన్ఎల్ టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఎంపీలు బస్తిపాటి నాగరాజు, డాక్టర్ బైరెడ్డి శబరి.**



**కర్నూలు ప్రతినిధి జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :** బిఎస్ఎన్ఎల్ కర్నూల్ బిజినెస్ ఏరియా టెలికాం అడ్వైజరీ కమిటీ 2024- 26 రెండు సంవత్సరాల కాలానికి మొదటి సమావేశం స్థానిక బిఎస్ఎన్ఎల్ భవన్ నందు గురువారం రోజున జరిగింది.

ఈ కార్యక్రమానికి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మరియు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరయ్యారు .నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం లో టెలికాం సేవలను అభివృద్ధి చేస్తాం : ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఇటీవల నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం నుంచి నియమించిన టెలికాం అడ్వైజరీ కమిటీ ( టిఏసి) మెంబర్లు పెరుమాళ్ళ విజయ్ కుమార్, మోమిన్ గౌస్ లాజం, చింతిబోయిన శ్రీనివాసులు, శ్రీ ఆడిక మధు, కురువ రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. మరియు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం టెలికాం రంగానికి ఎంతగానో సపోర్టు చేస్తున్నదని మరియు అత్యధిక బడ్జెట్టుబిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి కేటాయించిందని తెలిపారు. నంద్యాల నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు మొబైల్ సిగ్నల్ అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు . ముఖ్యంగా రోళ్ళపాడు లాంటి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పర్యాటక ప్రాంతాలకు త్వరలో మొబైల్ టవర్లను ఏర్పాటు చేయించడానికి కృషి చేస్తానని తెలిపారు . బిఎస్ఎన్ఎల్ అధికారుల దృష్టికి టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్లు ఏ ఊర్లో టవర్లు లేవు , ఎక్కడ సిగ్నల్ తక్కువగా ఉందన్న విషయాలు సమగ్రంగా ప్రజలను కలిసి ఒక నివేదిక తయారు చేసి ఇవ్వవలసిందిగా సూచించారు.

**కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం లో టెలికాం సేవలను అభివృద్ధి చేస్తాం**

టీఏసి సమావేశానికి హాజరైన కర్నూలు ఎంపీ శ్రీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ , కొత్తగా కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం నుండి నియమించబడిన టిఏసి మెంబర్లు శ్రీ బత్తిని జీవన్ కుమార్, కురువ మల్లికార్జున రెడ్డి, గురుభ చంద్రశేఖర్ , పర్ల భాస్కర్, కాపా రాఘవేంద్ర రెడ్డి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. టిఏసి సభ్యులు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ కు మరియు ప్రజలకు మధ్యవర్తిత్వం వహించి టెలికాం సేవలు అభివృద్ధి చేయడానికి కీలకపాత్ర వహించడానికి మంచి అవకాశం లభించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా సూచించారు. మరియు మాట్లాడుతూ వికసిత భారత్ నినాదంతో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తున్నారని అలాగే ముఖ్యంగా టెలికాం రంగంలో అభివృద్ధి సాధించడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు . బిఎస్ఎన్ఎల్ సంస్థ తక్కువ ఖర్చుతో టెలికాం సేవలను అందిస్తున్నదని మరియు మారుమూల గ్రామాలకు టెలికాం సేవలను విస్తరిస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా బిఎస్ఎన్ఎల్ అధికారులకు తమ వంతు సహకారం అందిస్తామని , అధికారులు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసి పనులు జరిగే విధంగా చేస్తామని తెలిపారు. ఇటీవలే కొన్ని గ్రామాలకు మొబైల్ టవర్లను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి శ్రీ పెమ్మసాని చంద్రశేఖ ను కూడా కలవడం జరిగిందని తెలిపారు .

**సామాజిక సేవ చేస్తున్న బిఎస్ఎన్ఎల్ సంస్థను ఆదరించండి:**

ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి. రమేష్ బిఎస్ఎన్ఎల్ కర్నూలు బిజినెస్ ఏరియా పరిధిలో అందిస్తున్న టెలికాం సేవలను వివరిస్తూ, టిఏసి సమావేశానికి ఇద్దరు ఎంపీలు హాజరైనందుకు చాలా సంతోషంగా ఉందని , బిఎస్ఎన్ఎల్ సమస్యలను ఇద్దరు ఎంపీలు దృష్టికి తీసుకువచ్చి , ఎంపీల సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని తెలిపారు . ప్రజలకు చేరువగా అతి తక్కువ ఖర్చుతో సామాజిక సేవ చేస్తున్న బిఎస్ఎన్ఎల్ సంస్థను అందరూ ఆదరించాలని కోరారు .

ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న టిఏసి సభ్యులు తమ ప్రాంతాలలోని సమస్యలను సమావేశంలో చర్చించారు. ప్రజలకు , బిఎస్ఎన్ఎల్ కు వారధిగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ కె .రాజేశ్వర రావు, ఐ .ఎఫ్. ఏ శ్రీమతి డి. శ్రీలత , ఏజీఎం ఆపరేషన్ శ్రీ పి. శ్రీనివాసరావు, ఏజీఎం అడ్మిన్ శ్రీ వి. శ్రీను నాయక్ , ఏజీఎం డోన్ శ్రీ జి.నారాయణస్వామి, ఏజీఎం మొబైల్ ఇన్స్టాలేషన్ శ్రీ ఎన్. చంద్రశేఖర్, ఏజీఎం ట్రాన్స్మిషన్ శ్రీ జి. వి .మురళీకృష్ణ , ఏజీఎం ప్లానింగ్ శ్రీ వి. జాన్సన్ మరియు ఇతర బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు .

# ఏలూరు జిల్లా అధికారులను అభినందించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**ఏలూరు జిల్లాలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి పర్యటన**

**జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు ప్రత్యేక అభినందనలు**

**రూ. 734 కోట్ల విలువైన 3.58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) : కూటమి ప్రభుత్వం వచ్చాక ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు ఏపీలో మొదటిగా ఏలూరు జిల్లాలో ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో, ధాన్యం కొనుగోళ్లలో జిల్లా అధికారులు చూపిన చొరవను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అభినందించారు.
ఇవాళ ఏలూరు విచ్చేసిన రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్ ధాన్యం సేకరణపై మాట్లాడుతూ, ఏలూరు జిల్లాలో 49,022 మంది రైతుల నుంచి రూ. 734 కోట్ల విలువైన 3,58,924 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం భేషుగ్గా ఉందన్నారు. సంబంధిత రైతులకు సొమ్ముకూడా చెల్లింపు చేయడం అభినందనీయమన్నారు.
3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ దానికి మిన్నగా ధాన్యం కొనుగోలు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డిలను మంత్రి అభినందించారు. ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి నేతృత్వంలో పౌర సరఫరాల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేశారన్నారు.





వీరందరిని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేకంగా అభినందించారు.
నాలుగు సంవత్సరాల అనంతరం రైతులు నిజమైన సంక్రాంతిని సంతోషంగా జరుపుకున్నారని నాదెండ్ల అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చాలా సమర్థవంతంగా జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో సుమారు మరో 10 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చారని, తప్పకుండా ప్రభుత్వం నుంచి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కూడా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి లను అభినందించారు.

# భారత్‌లో భారీగా పెరిగిన ఇంటర్నెట్ వాడకం

**యూజర్ల సంఖ్య 90 కోట్లను దాటుతుందని అంచనా**

న్యూఢిల్లీ,జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :
భారతదేశంలో రికార్డు స్థాయిలో ఇంటర్నెట్ యూజర్లు పెరుగుతున్నారు. 2025 నాటికి దేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 90 కోట్లను దాటుతుందని గురువారం ఒక నివేదిక వెల్లడించింది. డిజిటల్ కంటెంట్ కోసం దేశంలోని ప్రాంతీయ భాషల వినియోగం పెరుగుతుండటం ఇంటర్నెట్ యూజర్ల పెరుగుదలకు కారణంగా ఉందని చెప్పింది. ఇండియాలో 2024 నాటికి ఈ సంఖ్య 88.6 కోట్లకు చేరుకుంది. గత ఏడాదితో పోలిస్తే 8 శాతం బలమైన వృద్ధిని సూచిస్తుంది. ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ,మరియు కాంటార్ నివేదిక ప్రకారం, 488 మిలియన్ల వినియోగదారులతో గ్రామీణ భారతదేశం ఈ వృద్ధికి నాయకత్వం వహిస్తుంది. మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో గ్రామీణ వినియోగదారులు 55 శాతం వాటాని కలిగి ఉన్నారు. దాదాపుగా అందరు



యూజర్లు, అంటే 98 శాతం మంది భారతీయ భాషల్లో కంటెంట్‌ని యాక్సెస్ చేశారు. తమిళం, తెలుగు, మలయాళం వంటి భాషల్లో విస్తృతమైన కంటెంట్ ఉండటం కారణంగా అత్యంత ప్రజాదరణ లభిస్తోంది.పట్టణ ఇంటర్నెట్ యూజర్లలో సగానికి పైగా అంటే, 57 శాతం మంది ప్రాంతీయ భాషల్లో కంటెంట్‌ని ఇష్టపడుతున్నారు. ఇది అన్ని ప్లాట్‌ఫామ్స్‌లో స్థానిక భాష కంటెంట్‌కి పెరుగుతున్న డిమాండ్‌ని చూపిస్తోందని నివేదిక పేర్కొంది. గతేడాది నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గేమ్ ఛేంజర్‌గా మారింది. ప్రతీ 10 మంది ఇంటర్నెట్ యూజర్లలో 9 మంది ఏఐ ఎంబెడెడ్ కలిగిన యాప్స్‌ని వాడుతున్నారు. భారతదేశంలో జెండర్ గ్యాప్ కూడా తగ్గుతోందని, మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో 47 శాతం మంది మహిళలు ఉన్నారు. ఓటీటీ వీడియో, మ్యూజిక్ స్ట్రీమింగ్, ఆన్‌లైన్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా వినియోగం వంటి కార్యకలాపాలతో గ్రామీణ భారతం ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ వర్గాలు పట్టణ వినియోగదారుల్ని మించిపోయారు. 2023 మరియు 2024 మధ్య 54 శాతం పెరిగిన స్మార్ట్ టీవీలు మరియు స్మార్ట్ స్పీకర్లు వంటి సాంప్రదాయేతర పరికరాల స్వీకరణలో అర్బన్ ఇండియా ముందుంది. ఇదే సమయంలో పట్టణ, గ్రామీణ జనాభాలో ఇంటర్నెట్ యాక్సెస్ చేయడానికి మొబైల్ ఫోన్స్ అనేవి ప్రాథమిక మార్గంగా ఉన్నాయని నివేదిక పేర్కొంది.

# శాంతి వృద్ధాశ్రమంలో అన్నదానం

**-శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో చీరల పంపిణీ**





గుడివాడ జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) : శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కలవలపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ యాదవ సంఘం నాయకుడు తాతా చంద్రశేఖర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను గురువారం గుడివాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బేతవోలులోని శాంతి వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు అన్నదానం చేశారు. చీరలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జరిగిన సభలో హరి కుమార్ యాదవ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం తరపున చంద్రశేఖర్ యాదవ్ సోదరుడు తాతా సాయి మురళీకృష్ణ యాదవ్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. కలవలపల్లిలోనూ అన్ని వర్గాల ప్రజలకు విస్తృతంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో పేద వర్గాలకు మరింత మేలు చేకూరే విధంగా సేవా కార్యక్రమాలను నిర్వహించాలని హరికుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ముందుగా వృద్ధులతో కలిసి పుట్టినరోజు కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం నాయకులు జాజుల మునీంద్ర, మాకుల సత్యం, జాజుల తాతారావు, కంతేటి హరిబాబు, వరదా భీమాన్న్ తదితరులు పాల్గొన్నారు.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

**మూసివేతకు ఎలాంటి బెదిరింపులు లేవు**

**హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే**

**గతంలో ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా**

**సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్**




న్యూఢిల్లీ,జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :
గతంలో ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగం దాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా ఈ సంస్థ సంచలన నిర్ణయం ప్రకటించింది. కంపెనీ కార్యలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. సంస్థ మూసివేత గురించి కొంతకాలంగా తన ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో చర్చించినట్లు చెప్పారు. అనేక చర్చల తర్వాత సంస్థను మూసివేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత వెనుక ఎలాంటి బెదిరింపులు, భయాలు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలూ లేవని స్పష్టం చేశారు. తమ ప్రణాళికలు, ఐడియాలు ముగియడంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు. 'హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే. సంస్థ స్థాపించినప్పుడు నన్ను నేను నిరూపించుకునేందుకు ఎంతో కష్టపడేవాడిని. అయితే ఇప్పుడు నేను కంఫర్ట్ జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. ఈ సంస్థ వల్ల ఎంతో సాహసం చేశాను. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా. అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా పనిచేశా. ఇదంతా నాకో ప్రేమ కథలా అనిపిస్తోంది. ఇకపై నా భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతాను' అని నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూప్‌పై 106 పేజీల రిపోర్టును రిలీజ్ చేసింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసింది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగినది విదితమే. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరుగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టినదీ తెలిసిందే.

# పక్కదారి పట్టిన సంక్రాంతి సంబరాలు

**బాబు ఏలుబడిలో జూదంగా మారిన పండగ**

**పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి విమర్శలు**



కడప,జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :
రైతుల, ప్లలెల, అల్లుళ్ళ, మహిళల పండుగగా సంతోషంగా జరుపుకోవాల్సిన సంక్రాంతి పండుగ చంద్రబాబు పాలనలో జూదగాళ్ళ, త్రాగుబోతు, పందెం రాయుళ్ళ పండుగగా తయారుకావడం దురదృష్టకరమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంప్లలెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో కొన్ని కొన్ని జిల్లాలలో అక్కడక్కడా కొడిపందేల బరులు ఏర్పాటు చేసేవారని కాని ఈ సారి అన్ని జిల్లాల్లో దాదాపు అన్ని మండలాల్లో బరులు ఏర్పాటు చేశారని తెలిపారు. బరుల వద్ద మద్యం ఏరులై పారిందని చెప్పారు. బార్లు, బెల్టు షాపులు వెలిశాయాని చెప్పారు. మూడు ముక్కలాట, మంగతై, జూదం విచ్చలవిడిగా జరిగినట్లు చెప్పారు. కొన్ని చోట్ల అశ్లీల నృత్య ప్రదర్శనలు జరిగినట్లు చెప్పారు. గతంలో గుడివాడ క్యాసినో గురించి విన్నామని ఈ సారి అనేక చోట్ల క్యాసినోలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బరులు టిడిపి కూటమి నాయకుల ఆదాయవనరులుగా మారాయని తెలిపారు. ఇదేనా చంద్రబాబు ఆశించిన స్వర్ణాంధ్ర అని ప్రశ్నించారు. ఇదేనా వికసిత ఆంధ్ర అన్నారు. ఇదేనా ఆరోగ్య, ఆనంద, సంపద ఆంధ్ర అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించినట్లు చెప్పారు. ఇలాగే కొనసాగితే పూర్తిగా క్షీణించి అరాచక, ఆటవిక ఆంధ్ర ప్రదేశ్ అవుతుందని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# కోడి పందాల ప్రాంగణంలో జనసేన జండాలు

**పెనమలూరు పార్టీ నేత ముప్పా సస్పెండ్**



పెనమలూరుజనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :
పార్టీ గీత దాటిన ఓ నేతపై జనసేన హైకమాండ్ చర్యలు తీసుకుంది. ఉమ్మడి కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు వద్ద కోడిపందాలు నిర్వహించారు. అయితే, ఈ కోడిపందాల బరి వద్ద పెనమలూరు నియోజకవర్గ జనసేన నేత ముప్పా గోపాలకృష్ణ (రాజా) పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీన్ని పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణించింది.
దీంతో ముప్పా గోపాలకృష్ణను క్రమశిక్షణ చర్యల కింద సస్పెండ్ చేస్తున్నట్టు నేడు ఓ ప్రకటన విడుదల చేసింది. కోడి పందాల బరుల వద్ద ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు ఏర్పాటు చేయడం జనసేన పార్టీ విధానాలకు, ప్రతిష్ఠకు భంగకరం. ఇందుకు బాధ్యులైన మిమ్మల్ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నాం అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇకపై జనసేన పార్టీ కార్యక్రమాలతో మీకు ఎటువంటి అధికారిక సంబంధం లేదు అని ముప్పా గోపాలకృష్ణకు స్పష్టం చేశారు. ముప్పా గోపాలకృష్ణ పెనమలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ గా వ్యవహరిస్తున్నారు.

# కుంభమేళా ఎఫెక్ట్..

**ఆకాశాన్నంటిన విమాన టికెట్ల ధరలు!**

జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో సోమవారం నాడు (జనవరి 13న) మహా కుంభమేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈసారి 45 రోజుల పాటు జరిగే ఈ కుంభమేళాకు దేశం నలుమూలల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా కలుపుకుని 40 కోట్ల మంది వరకు భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళా జరగనుంది. అయితే, ఈ మహా కుంభమేళా కారణంగా ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే విమాన టికెట్ల ధరలు ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నాయి. ట్రావెల్ పోర్టల్ ఇక్సిగో ప్రకారం.. దేశ రాజధాని ఢిల్లీ-ప్రయాగ్‌రాజ్ మధ్య విమాన టికెట్ రేట్లు 21 శాతం మేర పెరిగాయి. అలాగే భోపాల్, ప్రయాగ్‌రాజ్ మధ్య విమాన ఛార్జీలు గతేడాది రూ. 2,977గా ఉంటే... ఇప్పుడు ఏకంగా 498 శాతం పెరిగి రూ. 17,796కు చేరింది.అటు బెంగళూరు-ప్రయాగ్‌రాజ్ మధ్య కూడా విమాన టికెట్ రేట్లు భారీగానే పెరిగాయి. ఏకంగా 89 శాతం పెరిగి, రూ. 11,158కి చేరింది. అలాగే ముంబయి, ప్రయాగ్‌రాజ్ మధ్య విమాన టికెట్ ధరలు 13 శాతం పెరగడంతో రూ. 6,381కు చేరింది. అహ్మదాబాద్, ప్రయాగ్‌రాజ్‌ల మధ్య నడిచే విమానాల్లోనూ ఛార్జీలు 41 శాతం పెరిగినట్లు ఇక్సిగో పేర్కొంది.ఇక ప్రయాగ్‌రాజ్ సమీపంలో ఉన్న వారణాసి, లక్నో నగరాల నుంచి టికెట్ ధరలు 21 శాతం పెరిగినట్లు తెలిపింది. వారణాసి టికెట్లకు 127 శాతం డిమాండ్ పెరిగితే.. లక్నో టికెట్లకు 42 శాతం డిమాండ్ పెరిగింది. అలాగే సగటున విమాన సర్వీసుల బుకింగ్స్ లో 162 శాతం పెరుగుదల నమోదైంది.




# ‘బ్రహ్మా ఆనందం’ టీజర్ రిలీజ్

టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ‘బ్రహ్మ ఆనందం’. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తే.. రాజా గౌతమ్, బ్రహ్మానందం తాత మనవడిగా కనిపించబోతున్నట్లు అర్థమవుతుంది. దరిద్రంను పర్స్‌లో పెట్టుకుని బ్రతుకుతున్న రాజా గౌతమ్‌కి అతడి లైఫ్‌లో తాతా వచ్చిన అనంతరం జరిగిన కథేంటి అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. ఫుల్ హిలేరియస్‌గా ఉన్న ఈ టీజర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.

# ఆసక్తికరంగా ‘ఘాటి’ దేశీరాజు గ్లింప్స్

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు క్రిష్ డైరెక్షన్‌లో సీనియర్ నటి అనుష్క శెట్టి నటిస్తున్న తాజా చిత్రం ‘ఘాటి’. ఈ సినిమాలో తమిళ నటుడు విక్రమ్ ప్రభు దేశీరాజు అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్రకు సంబంధించిన గ్లింప్స్ ను చిత్రం యూనిట్ నిన్న విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసింది. ఈ గ్లింప్స్ ను యాక్షన్, బైక్ స్టంట్స్ తో ఆసక్తికరంగా మలిచారు. చివరలో అనుష్క కూడా బైక్ నడుపుతూ కనిపించారు. ఇక ఈ చిత్రంలో అనుష్క పాత్ర కూడా చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందని ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఈ సినిమాకు నాగవెల్లి విద్యా సాగర్ సంగీతం అందిస్తుండగా యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ‘ఘాటి’ మూవీ ఏప్రిల్ 18న తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల




# వెంకటేష్ అప్పటి విక్టరీ రిపీట్..!

విక్టరీ వెంకటేష్ సినిమా వచ్చింది అంటే ఫ్యామిలీ ఆడియన్స్ అంతా కూడా ఆసక్తిగా ఉంటారు. అదే పండగకి సినిమా రిలీజ్ అంటే మరింత క్రేజ్ ఉంటుంది. ఈ సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు విక్టరీ వెంకటేష్. పండగకు ఫ్యామిలీ అంతా కలిసి చూసే సినిమాగా సంక్రాంతికి వస్తున్నాం కి సూపర్ హిట్ టాక్ వచ్చింది. ఐతే ఈ సంక్రాంతికి వెంకటేష్ సినిమాతో పాటుగా రాం చరణ్ గేమ్ ఛేంజర్, బాలకృష్ణ డాకు మహారాజ్ సినిమాలు వచ్చాయి. ఈ సినిమాల్లో గేమ్ ఛేంజర్ కి మిశ్రమ స్పందన రాగా వసూళ్లు కూడా సోసోగానే ఉన్నాయి. ఇక పండగకు ఒకరోజు ముందు రిలీజైన బాలయ్య డాకు మహారాజ్ సినిమా మాస్ ఆడియన్స్ ని మెప్పించింది. ముఖ్యంగా నందమూరి ఫ్యాన్స్ కి ఈ సినిమా బాగా ఎక్కేసింది. బాలకృష్ణలోని మాస్ యాంగిల్ ని బాబీ పర్ఫెక్ట్ గా ఎగ్జిక్యూట్ చేశాడని అంటున్నారు. ఐతే ఈ రెండిటి కన్నా చివరగా రిలీజైన సంక్రాంతికి వస్తున్నాం సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళ్తుంది. వెంకటేష్ అనీల్ రావిపూడి ఈ కాంబో అంటేనే సూపర్ హిట్ అనేలా ఎఫ్2, ఎఫ్3 సినిమాలు చూపించాయి. ఐతే మళ్లీ అదే కాంబో అదే రిజల్ట్ ఇంకా చెప్పాలంటే అంతకన్నా మంచి ఫలితాన్ని అందుకుందని చెప్పొచ్చు. ఐతే ఈ ఇయర్ సంక్రాంతి రిజల్ట్ చూస్తే ఆరేళ్ల క్రితం సంక్రాంతి ఫలితాన్నే రిపీట్ చేసినట్టు ఉంది. 2019 లో సంక్రాంతికి రాం చరణ్ వినయ విధేయ రామ సినిమాతో వచ్చాడు. బాలయ్య ఎన్ టీ ఆర్ కథానాయకుడు తో వచ్చాడు. వెంకటేష్ ఎఫ్ 2 సినిమా రిలీజైంది. ఐతే ఈ 3 సినిమాల్లో వెంకటేష్ ఎఫ్2 నే సూపర్ హిట్ గా నిలిచింది. అప్పుడు చరణ్ వినయ విధేయ రామ ఫ్లాప్ అవ్వగా ఇప్పుడు గేమ్ ఛేంజర్ పర్వాలేదు అనిపించుకుంది. ఐతే అప్పుడు ఎన్ టీ ఆర్ బయోపిక్ తో వచ్చిన బాలయ్య ఫలితం నిరాశపరచగా ఈసారి డాకు మహారాజ్ గా బాలయ్య ఇంప్రెస్ చేశాడు. ఐతే వెంకటేష్ మాత్రం అప్పుడు ఎఫ్2 తో హిట్ కొట్టాడు అదే విక్టరీని సంక్రాంతికి వస్తున్నాం తో కూడా రిపీట్ చేశాడు. సో మొత్తానికి వెంకటేష్ విక్టరీ మాత్రం రిపీట్ అయ్యిందని చెప్పొచ్చు.





# సైఫ్ అలీఖాన్‌పై దాడి ఎంతగానో కలిసివేసింది

## : చిరంజీవి

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దుండుగుడు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన గుర్తుతెలియని వ్యక్తి.. సైఫ్‌ను కత్తితో పొడిచాడు. దీంతో ఆయకు ఆరోచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం లీలావతి దవాఖానలో చికిత్స పొందుతున్నారు. దీనిపై సినీ నటులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి తనను ఎంతగానో కలచివేసిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

# ఛార్మింగ్ లుక్‌లో ప్రభాస్

అగ్ర హీరో ప్రభాస్ ఈ ఏడాది వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం ‘ది రాజా సాబ్’ చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ ఛార్మింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని హారర్ కామెడీ జోనర్ కావడంతో ఈ సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. ‘ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త రొమాంటిక్ అవతారంలో కనిపిస్తారు. వినోదంతో పాటు కావాల్సినంత యాక్షన్ హంగులుంటాయి. అభిమానులకు ఓ పండగలా దర్శకుడు మారుతి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు’ అని చిత్ర బృందం పేర్కొంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, రచన-దర్శకత్వం: మారుతి.



# సెలబ్రిటీలకు భద్రత లేకుండా పోయిందదా?

భారతదేశంలో సినీపరిశ్రమ ప్రముఖులపై దాడులు నివ్వెరపోయేట్టు చేస్తున్నాయి. ముఖ్యంగా సెలబ్రిటీలకు భద్రత లేకుండా పోయిందనే ఆందోళన అంతకంతకు పెరుగుతోంది. ఓవైపు మాఫియా కుట్రలు, మరోవైపు బంధిపోట్ల ఎటాక్ లు చూస్తుంటే అసలేం జరుగుతోంది? అన్న ఆందోళన నెలకొంది. చాలా సందర్భాల్లో సెలబ్రిటీలను వెన్నుపోటు పొడిచింది నమ్మినవాళ్లు, సేవకులేననేది గత చరిత్ర.

ఇటీవల బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, అతడి కుటుంబంపై లారెన్స్ బిష్ణోయ్ దాడులు, బెదిరింపుల గురించి తెలిసిందే. సల్మాన్ కట్టుదిట్టమైన భద్రత నడుమ మాత్రమే బయట కాలు పెట్టాల్సిన పరిస్థితి. పలుమార్లు ఎటాక్ ల నుంచి అతడు అదృష్టవశాత్తూ బయటపడ్డాడని పోలీసుల విచారణలో తేలింది. తన ఇంటి పరిసరాల్లో, ఔట్ స్కర్ట్స్ లోని గెస్ట్ హౌస్ లోను అతడిపై స్కెచ్ వేయగా, అదృష్టవశాత్తూ మిస్సయ్యాడు. మరోవైపు సల్మాన్ స్నేహితుడు, రాజకీయ నాయకుడు అయిన బాబా సిద్ధిఖ్ హత్యోదంతం సంచలనమైన సంగతి తెలిసిందే. బిష్ణోయ్ గ్యాంగ్ ఈ హత్య చేసినట్టు అంగీకరించింది. సల్మాన్ కి పలుమార్లు హెచ్చరికలు కూడా పంపింది. ప్రస్తుతం సల్మాన్ కి వై కేటగిరీ భద్రత కల్పించినా, ప్రయివేట్ సెక్యూరిటీ నిరంతరం పహారా కాస్తున్నా కానీ, అతడి ప్రాణాన్ని కాపాడే విషయంలో ఇంకా ఆందోళనలు అలానే ఉన్నాయి.ˇల్మాన్ ఖాన్ ని బెదిరించడమే కాదు.. కోట్లాది రూపాయలు ముట్టజెప్పకపోతే కింగ్ ఖాన్ షారూఖ్ ని కూడా చంపేస్తామని దుండగులు బెదిరించారు. ఈ బెదిరింపులపైనా పోలీసులు విచారిస్తున్నారు. ఇదిలా ఉండగానే ఇప్పుడు బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్‌పై అతడి నివాసంలో జరిగిన దాడి అభిమానులను, వినోద పరిశ్రమను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అధికారులు ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ దాఖలు చేశారు. నేరస్థుడిని పట్టుకోవడానికి సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాలను చురుకుగా విశ్లేషిస్తున్నారు. ఈ సంఘటన ప్రముఖుల పరిసరాల భద్రత గురించి విస్తృత చర్చలకు దారితీసింది. ఇది దొంగతనం కోసం ప్రయత్నంలో జరిగిన దాడిగా అభివర్ణిస్తున్నా ఇందులో నిజాలేంటో తేలాల్సి ఉంది. సైఫ్ ఆరోగ్యం గురించి వైద్యులు భరోసా ఇస్తున్నా కానీ, చొరబాటుదారుడు అతడి ఇంట్లోకి ఎలా సులభంగా ప్రవేశించాడనే దానిపై ఇంకా



స్పష్టత లేదు. సైఫ్ వంటి ఉన్నత స్థాయి సెలబ్రిటీకి భద్రత లేకపోవడం నిజంగా ఆశ్చర్యపరుస్తోంది. దుండగుడి దాడి సమయంలో అంగరక్షకులు లేదా భద్రతా సిబ్బంది లేకపోవడంపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అలాగే సైఫ్ పై దాడి జరిగిన సమయంలో కేవలం ఒకే ఒక్క పనిమనిషి ఉన్నారని, ఇంట్లో కరీనా కపూర్ కూడా లేరని చెబుతున్నారు. ముంబై పోలీసులు బాధ్యతగా సెలబ్రిటీలకు భద్రతను అందిస్తున్నా కానీ, వారు సేఫ్ అనడానికి భరోసా ఏదీ లేదు. భద్రతా చర్యలు ఉన్నప్పటికీ ప్రజలు, ప్రముఖుల భద్రత గురించి ఆందోళన చెందుతున్నారు. వరుసగా సెలబ్రిటీల పై దాడులు, ప్రముఖుల పరిసరాల్లో కఠినమైన భద్రత అవసరాన్ని హైలైట్ చేస్తోంది. ముఖ్యంగా వ్యక్తిగత సిబ్బందిని మెయింటెయిన్ చేసే సెలబ్రిటీలకు కష్టకాలంలో బెదిరింపుల సమయంలో ప్రభుత్వ సిబ్బంది పహారాను జోడించినా కానీ, రక్షణ లేకుండా పోవడం అందరిలో భయాందోళనలను పెంచుతోంది. ప్రజల్లో గొప్ప ఫాలోయింగ్ ఉండి, వందల కోట్ల ఆస్తులు ఉన్న స్టార్ హీరోల్ని కాపాడటం అనేది ఇప్పుడు పోలీస్ శాఖకు పెను సవాల్ గా మారుతోంది.

# భద్రత మాసోత్సవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, జనవరి 16, రిపబ్లిక్ న్యూస్ :-** రోడ్డు భద్రత మాసోత్సవాలలో వాహన చోదకులను భాగస్వాములు చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్ లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కరపత్రాలు, ఫ్లెక్సీ బ్యానర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ నెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సంబంధిత శాఖల అధికారులు వాహన చోదకులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యులను చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులకు సంబంధించిన బ్లాక్ స్పాట్స్ గుర్తించి క్లియర్ చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలన్నారు. మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ ని ధరించడం, హెల్మెట్ యొక్క ప్రాధాన్యతను తెలియజేయడం అలాగే కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం అలాగే మద్యం సేవించి వాహనాలను నడపడం వలన జరిగే అనర్థాలను వివరించి వాటికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ వివరించారు.

# శిల్పానగర్ లో వార్డు పర్యటన నిర్వహించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల పట్టణంలో బొంతలా వీధి శిల్ప నగర్ ఏర్పడి 17 ఏళ్ళు పూర్తి కావస్తున్న గత పాలకులు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ వార్డ్ పర్యటన నిర్వహించారు అందులో భాగంగా వారి దృష్టికి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండి, కరెంటు తీగలు క్రిందకు వేలాడుతూ,ఓపెన్ డ్రైనేజ్ కాలువలు ప్రవహిస్తూ ఉండటంతో పిల్లలు వృద్దులకు ప్రమాదకర పరిస్థితి ఉందని తెలియజేశారు . అనంతరం ప్రజల నుండి వినతులు స్వీకరించి త్వరలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తామన్నారు అలాగే కాలనీ ఇళ్ల మధ్యలోనున్న స్థలంలో ఆమోదయోగ్య కట్టడం నిర్మించాలని ప్రజల నుండి వచ్చిన వినతిని స్వీకరించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని బొంతలా వీధి శిల్పా నగర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు నాయకులు వారికి ఘనస్వాగతం పలికారు ఈ కాలనీ ఏర్పడి 17 ఏళ్ళు కావస్తున్న అక్కడ నివసిస్తున్న ప్రజల కొరకు కనీస సౌకర్యాలు లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండిపోవడం, కరెంటు తీగలు క్రిందకు వేలాడుతూ ఉండటం,ఓపెన్ డ్రైనేజ్ కాలువలు ప్రవహిస్తూ ఉండటంతో పిల్లలు వృద్దులకు ప్రమాదకరంగా పరిస్థితి చూసి ఎన్ఎండి ఫిరోజ్ గారు ఈ సమస్యలను త్వరతగతిన పరిష్కరిస్తామని స్థానికులకు హామీనిచ్చారు. అదే విధంగా ఈ కాలనీలో ఖాళీగా ఉన్న స్థలంలో కమ్యూనిటీ హాల్/ ఆట స్థలం/ఆమోదయోగ్యమైన కట్టడం నిర్మించాలని ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి త్వరలో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి తెలియజేసీ పరిష్కరిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో 9 వ వార్డు ఇంచార్జి చిన్నంశెట్టి శ్రీనివాసులు , 10 వార్డు ఇంచార్జ్ ఎస్ అన్వర్ , కరీముల్లా , సింహాద్రి సురేష్ బాబు , పెద్ద మురళి , కామిని మల్లికార్జున , ఇసుక చాంద్ , బింగుమల్లే శ్యాంసుందర్ గుప్తా , గొల్ల శంకర్ , ఆసిఫ్ , జబ్బర్ , ఖాదర్ భాషా , షాహిన్ భాష , హుస్సేన్ భాష , అక్తర్ , నూర్ భాషా , భవనాసి శ్రీధర్ , ఎల్లతల శ్రీనివాసులు , సంఘ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు రెవెన్యూ సేవలు సక్రమంగా అందాలి- ఆర్డీవో విశ్వనాథ్




**నంద్యాల అర్బన్ జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :** ప్రజలకు రెవెన్యూ సేవలు సక్రమంగా అందేలా రెవెన్యూ అధికారులు విధులు నిర్వహించాలని ఆర్డిఓ విశ్వనాథ్ పేర్కొన్నారు. స్థానిక రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఆర్డిఓ విశ్వనాథ్ రెవెన్యూ సదస్సు కార్యక్రమంపై రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ కానాల పంచాయతీ పరిధిలో 160 కే జాతీయ రహదారి భూసేకరణ సమస్యలను పరిష్కరించి వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతులు సొంత పొలాలు చుక్కల భూమిలో ఉంటే వాటిని రికార్డులు పరిశీలించి పరిష్కరించాలన్నారు .ప్రభుత్వ గ్రీవెన్స్ లో వచ్చిన రైతుల రెవెన్యూ, భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా విధులు నిర్వహించాలని సూచించారు. రెవెన్యూ సేవల పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉండేలా రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని పరిష్కరించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ తహసిల్దార్ ప్రియదర్శిని, రూరల్ తాసిల్దార్ పత్తి శ్రీనివాసులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి వేతన దారులకు పనులు కల్పించండి

**లేబర్ మొబిలైజేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి - జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల ప్రతినిధి, జనవరి 16, రిపబ్లిక్ న్యూస్ :-** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామపంచాయతీలో ప్రతిరోజు వందమంది ఉపాధి వేతనదారులకు పనులు కల్పించి నిర్దేశించిన లేబర్ బడ్జెట్ మొబిలైజేషన్ లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లేబర్ బడ్జెట్, హౌసింగ్ మ్యాండేస్, సచివాలయ సర్వీసులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్లస్టర్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లేబర్ బడ్జెట్ మొబిలైజేషన్ కు సంబంధించి ఇంకా 16 లక్షల 5 వేల పని దినాలు కల్పించాల్సి ఉందని ప్రతిరోజు ప్రతి గ్రామపంచాయతీలో వందమంది ఉపాధి వేతనదారులకు పనులు కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏపీఓ, ఎపిడి, ఎంపీడీఓలను ఆదేశించారు. సమయం తక్కువగా ఉందని నిర్దేశించిన లేబర్ బడ్జెట్ లక్ష్యాన్ని మండలాలు, గ్రామాల వారీగా రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రతి గ్రామపంచాయతీలో వందమంది ఉపాధి వేతనదారులకు పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటూ మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ మ్యాండేస్ క్రింద 90 రోజుల పని దినాలు ఉపాధి వేతన దారులకు కల్పిస్తే దినసరి సరాసరి రేటు పెరుగుతుందన్నారు. మంజూరు చేసిన 850 గోకులం షెడ్ల నిర్మాణాలకు గాను 276 మాత్రమే పూర్తి చేశారని మిగిలిన పశువుల షెడ్లను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ఇళ్ల నిర్మాణం కింద ఇటీవల నిర్దేశించిన 4,772 గృహ నిర్మాణాల లక్ష్యాన్ని మార్చి 31వ తేదీలోగా పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హౌసింగ్ డిఈ, ఏఈ లను కలెక్టర్ ఆదేశించారు.

సచివాలయ సిబ్బందికి కేటాయించిన ఎనిమిది రకాల సర్వేలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయించాలని ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. సోషల్ ఆడిట్ ద్వారా షెడ్యూల్డ్ కులాల డేటా ధ్రువీకరణ, తప్పిపోయిన పౌరుల మ్యాపింగ్, %భూాజూ% కంప్యూటరీకరణ, కమ్యూనిటీ ప్రొఫైల్ నవీకరణ, %చీూజ×% అనుసంధానం, హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్, ఆధార్ ప్రత్యేక శిబిరాలు, స్కూల్ టాయిలెట్ల తనిఖీ, ఉద్యోగుల మ్యాపింగ్ తదితర సర్వేలను పూర్తి చేయాలన్నారు. అలాగే సచివాలయ ఉద్యోగుల హాజరు ఇన్ టైం, అవుట్ టైం ఖచ్చితంగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ జనార్ధన్ రావు, హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రహదారి భద్రత పై వాహదారులకు అవగాహన కల్పించండి

**డిసెంబరు 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నిర్వహణ**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**







**కర్నూలు, ప్రతినిధి జనవరి 16 (రిపబ్లిక్ న్యూస్):** రహదారి భద్రత పై వాహదారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు-2025 కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వాహనదారులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యం చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదని, మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమని, వాహనదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమని వాహనదారులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణించరాదని తెలియజేయాలన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులకు సంబంధించిన బ్లాక్ స్పాట్స్ గుర్తించి క్లియర్ చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, ఉప రవాణా కమీషనర్ శాంతకుమారి, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను జయప్రదం చెయ్యండి

### జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా




**నంద్యాల క్రైం, జనవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను జయప్రదం చేయాలని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి. ప్రతి సంవత్సరం చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. హెల్మెట్ ధరించకపోవడం.. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంతో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఏటా రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహించే రవాణా శాఖ ఈసారి మాసోత్సవాలను నిర్వహిస్తోంది. జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్ రూల్స్‌పై చాలా మందికి అవగాహన ఉంది. కానీ నిర్లక్ష్యంతో పాటించడం లేదు. ప్రధానంగా హెల్మెట్ ధరించకపోవడంతో అనేక మంది మరణిస్తున్నారు. స్కూళ్లు, కాలేజీలతో పాటు ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నారు.

**రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే మా ప్రధాన లక్ష్యం : జాగ్రత్తలు**

ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ , కారు నడిపేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. మూలమలుపుల వద్ద రోడ్డు దాటకూడదు. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న చోట ఓవర్‌టేక్ చేయొద్దు. అతివేగంగా వాహనం నడిపితే అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. డ్రైవింగ్ చేసే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడడం చెయ్యరాదు. రాత్రివేళల్లో విధిగా డిప్పర్ వాడాలి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్. యుగంధర్ బాబు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు జి.శ్రీకాంత్, జి.టి నాయుడు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com